క్లుప్తంగా

చెక్ పోస్టులను పటిష్ట పర్చాలి



కారు తనిఖీ చేస్తున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యాన నియోజకవర్గ సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను పటిష్టం చేయాలని, ప్రతి వాహనం తనిఖీ చేయాలని డీఎస్పీ ఎన్.చంద్రభాను కోరారు. బుధవారం ఇల్లెందు – ఖమ్మం, ఇల్లెందు – మహబూబాబాద్, ఇల్లెందు – గుండాల రోడ్లలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను తనిఖీ చేశారు. వచ్చి, వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతీ వాహనం తనిఖీ చేయాలని, అక్రమంగా తరలించే డబ్బు, మద్యంపై నిఘా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

చర్యలు తీసుకోవాలి



పంటలను పరిశీలిస్తున్న నాయకులు

పాల్వంచ: నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని బండ్రుగొండ గ్రామంలో వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. కల్తీ విత్తనాల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, మూడు నెలలు దాటినా కనీసం 12 అంగుళాల ఎత్తు ఎదగలేదని తెలిపారు. కార్యక్రమంలో పూనెం రమేశ్, కంటే రాములు, నల్లెల రమణయ్య, కృష్ణ, నాగేంద్రబాబు, వీరేశ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో నీటి సౌకర్యం ఏర్పాటు



డీపీ మోటారును పరిశీలిస్తున్న ముత్తయ్య

సాక్షి ఎఫెక్ట్..

టేకులపల్లి: మండలంలోని కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురంలో పది రోజుల నుంచి నీటి కష్టాలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. డైరెక్ట్ పంపింగ్ (డీపీ) మోటారు పని చేయడం లేదు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. మూడు రోజుల నుంచి గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు జరుగుతున్నాయి. నీరు లేక సమీపంలోని వాగు వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందని ప్రజలు వాపోయారు. మనుషులకే కాకుండా పశువులకు కూడా నీరు లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై 'సాక్షి'లో 'పది రోజులుగా తాగునీటి కటకట' అనే శీర్షికన వార్తా కథనం ప్రచురితమైంది. దీనికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ముత్తయ్య స్పందించారు. స్వయంగా గ్రామానికి వెళ్లి పాడైన మోటారుకు మరమ్మతులు చేయించారు. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వద్దకు, గ్రామానికి ప్రత్యామ్నాయంగా నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

టేకులపల్లి మండలంలోని కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు మారోజు శ్రీనివాసాచార్యులు, విక్రమాచార్యులు, చైతన్యాచార్యులు, వసంతాచార్యులు, రవితేజాచార్యులు ఆధ్వర్యంలో పూజా, ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూనెం వీరస్వామిదొర, నరేశ్‌పటేల్, కుంజ రవి, కుంజ రమేశ్, చీమల భద్రయ్య, పూనెం బొర్రయ్య, కల్తీ స్వామి, కల్తీ భాస్కర్, రేపల్లె వెంకటేశ్వర్లు, పోరండ్ల నవీన్, పూనెం నాగేశ్వరరావు, ఇర్ప చిరంజీవి, ముడిగ కోటి పాల్గొన్నారు.

నేటి 5కే రన్‌ను విజయవంతం చేయాలి

పాల్వంచ: అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం 6 గంటలకు అర్బన్ పార్క్ నుంచి 5కే రన్ నిర్వహిస్తున్నామని పాల్వంచ రేంజర్ అనిల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నాసిరకంగా సీసీ రోడ్లు..

- గోదావరి ఇసుకకు బదులు నాసిరకం వాడకం
- ఫలితంగా మూన్నాళ్లకే రోడ్లపై పగుళ్లు
- అయినా పట్టింపు లేనట్లుగా అధికారులు
- మండలానికి రూ.1.47 కోట్లు ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు



రోడ్ల నిర్మాణానికి వాడుతున్న ఎర్ర మట్టితో కలిసి ఉన్న ఇసుక, నాసిరకం కంకర

జూలూరుపాడు: గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, కల్వర్టుల నిర్మాణానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.1.47 కోట్లు మంజూరు కాగా.. మండలంలోని 13 గ్రామపంచాయతీలకు వీటిని కేటాయించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి జూలూరుపాడుకు రూ.18 లక్షలు, కాకర్లకు రూ.11 లక్షలు, పడమటనర్సాపురానికి రూ.14 లక్షలు, గాంధీనగర్‌కు రూ.2 లక్షలు, వెంగన్నపాలెంకు రూ.20 లక్షలు, గుండెపుడికి రూ.5 లక్షలు, భేతాళపాడుకు రూ.10 లక్షలు, అన్నారుపాడుకు రూ.13 లక్షలు, గుండ్లరేవుకు రూ.5లక్షలు, కొమ్ముగూడెంకు రూ.4.5 లక్షలు, గురువాగుతండాకు రూ.4 లక్షలు, మాచినేనిపేటకు రూ.5 లక్షలు, కరివారిగూడెంకు రూ.10 లక్షలు, పాపకొల్లుకు రూ.15.5 లక్షల నిధులను వెచ్చిస్తున్నారు. అలాగే, సాయిరాంతండాలో రూ.10 లక్షలతో డ్రెయినేజీ నిర్మించనుండగా.. ఇటీవలే వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పడమటనర్సాపురం, జూలూరుపాడు, వెంగన్నపాలెం, గుండెపుడి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టగా ఎక్కడ కూడా నాణ్యత పాటించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

పర్యవేక్షణ లోపం..

పది కాలాలపాటు ఉండాల్సిన రోడ్ల నిర్మాణాన్ని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో కాంట్రాక్టర్లు నాణ్యతా లోపంతో పనులు చేపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉండగా, ఇంజనీరింగ్‌శాఖ నిర్దేశించినట్లు నాణ్యమైన ఇసుక, కంకర, సిమెంటు వాడటం లేదని చెబుతున్నారు.



ఎర్ర ఇసుకతో పోసిన సీసీ రోడ్డు

నాసిరకం సామగ్రి

సీసీ రోడ్ల నిర్మాణానికి గోదావరి ఇసుకను వాడాల్సి ఉన్నా మండలంలోని ఎదళ్లవాగు, రాళ్లవాగు, పెద్దవాగు, తుమ్మలవాగు ఇసుక ఉపయోగిస్తున్నారు. మట్టి, దుబ్బతో ఉన్న నల్లటి, ఎర్రని ఇసుక, నాసిరకమైన కంకరతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని తెలుస్తోంది. కంకర, ఇసుక, సిమెంట్ నిబంధనల ప్రకారం మిక్సింగ్ చేయకుండానే రోడ్లు నిర్మిస్తుండగా, తొలుత యాష్, కంకర కూడా నిబంధన మేరకు పోయడం లేదని తెలుస్తోంది. క్యూరింగ్ కూడా సక్రమంగా చేయకపోవడంతో రోడ్లు పోసిన వెంటనే పగుళ్లు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించేలా పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యత పాటించేలా చూస్తాం..



నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. సీసీ రోడ్లకు నాసిరకమైన ఇసుక వాడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీంతో పనులు నిలిపివేయించాం. నిబంధనలకు అనుగుణంగా రోడ్లు నిర్మించేలా నిత్యం పర్యవేక్షిస్తాం.

–నాగేందర్, పీఆర్ ఏఈ జూలూరుపాడు

అన్ని పార్టీల నాయకులు సహకరించాలి

ఇల్లెందు: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి జె.కాశయ్య కోరారు. ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘనపై సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. అలాగే, అర్హులు ఏప్రిల్ 16 వరకు ఓటు హక్కు కోసం నమోదు చేసుకునేందుకు ఉన్న అవకాశంపై ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ రవికుమార్, డీటీ విజయ్, వివిధ పార్టీల నాయకులు ఎస్‌ఏ నబీ, సుదర్శన్‌కోరీ, బుర్ర వెంకన్న, శ్యామ్ తివారీ, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి కాశయ్య

వర్క్‌షాప్ హెచ్‌ఓడీని కలిసిన నాయకులు



హెచ్‌ఓడీ శ్రీకాంత్‌తో యూనియన్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్ హెచ్‌ఓడీ శ్రీకాంత్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కమిటీ వివరాలను ఆయనకు ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వివరించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ.. వర్క్‌షాప్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ పాటుపడుతుందని తెలిపారు. అలాగే, ఉద్యోగులు భద్రతా చర్యలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ అశోక్, నాయకులు సంఘవీర ఐమన్స్, బొజ్జా వెంకటస్వామి, ఎండీ సత్తార్‌పాషా, శ్రీనివాస్, బాబుద్దీన్, కిరణ్, శ్రీమన్నారాయణ, గోపాల్, కొప్పుల కుమార్, టీఆర్ఎస్.రాజు, చంద్రశేఖర్, సమ్మయ్య, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

ఇల్లెందురూరల్: గ్రామాల్లో నీటిఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాతోపాటు ప్రత్యామ్నాయంగా నీటి వనరును సిద్ధం చేసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు కూలీల హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, జాబ్‌కార్డ్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ పనికల్పించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీఓ చిరంజీవి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ ధన్‌సింగ్

సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

జూలూరుపాడు: మాదిగలను మోసగించిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు పిలుపునిచ్చారు. బుధవారం జూలూరుపాడులో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లో జరిగిన మాదిగల సభలో వర్గీకరణ చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చి కాలయాపన కోసం కమిటీని ఏర్పాటు చేయడం మోసం చేయడానికేనని తెలిపారు. ఈ నెల 30న సంగారెడ్డిలో జరిగే ఆత్మీయ సమ్మేళన సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు మోదుగు సుగుణారావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, దేవేందర్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సేఫ్టీ ఆఫీసర్‌కు సన్మానం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధి పీవీకే–5 షాఫ్ట్ గని సేఫ్టీ ఆఫీసర్ షాకీర్ కార్పొరేట్ ఏరియాలోని విజిలెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను ఉద్యోగులు బుధవారం సన్మానించారు. అలాగే, సేఫ్టీ ఆఫీసర్‌గా నియమితులైన ఈశ్వరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్‌తో పాటు హుమాయిన్ సందిరి శ్రీనివాస్, దళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



షాకీర్‌ను సన్మానిస్తున్న గని ఉద్యోగులు

గవర్నర్‌ను కలిసిన ఇల్లెందు ఎమ్మెల్యే



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు: నూతనంగా నియమితులైన రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్‌భవన్‌లో బుధవారం గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఆర్ఓఆర్ వెరిఫికేషన్



న్యాయవాద బృందానికి స్వాగతం పలుకుతున్న సింగరేణి అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని ఇల్లెందు గెస్ట్‌హౌస్‌లో బుధవారం విశాఖపట్టణం లా అకాడమీ ఆధ్వర్యంలో ఆర్ఓఆర్ వెరిఫికేషన్ నిర్వహించారు. రెండు రోజులపాటు ఈ కార్యక్రమం సాగనుండగా, ఈ కార్యక్రమానికి వచ్చిన అడ్వకేట్లు వి.పార్వతీశం, ఏవీఎస్ సుబ్రమణ్యం, వి.రాజేశ్వరికి సింగరేణి కార్పొరేట్ వెల్ఫేర్ జీఎం కట్టా బసవయ్య, ఇతర అధికారులు, సింగరేణి కాలరీస్ వెల్ఫేర్ అసోషియేషన్ నాయకులు స్వాగతం పలికారు. అడ్వకేట్స్ బృందం మొదటిరోజు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారుల వివరాలను సేకరించి, ఆర్వోఆర్ విధి విధానాల గురించి తెలుసుకున్నారు. బి.వెంకటేశ్వరరావు, వీసం కృష్ణయ్య, ఆంతోటి నాగేశ్వరరావు, కనకయ్య, చంద్రశేఖర్‌రావు, కొండయ్య, అజయ్‌కుమార్, రాందాస్ పాల్గొన్నారు.

మహిళకు వేధింపులు

ఇల్లెందు: ఒంటరి మహిళను వేధిస్తున్న వ్యక్తిపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సీఐ టి.కరుణాకర్ కథనం ప్రకారం.. రేపల్లెవాడకు చెందిన అజ్మీర గౌతమి భర్త రాజు 2018లో మృతి చెందాడు. అదే ప్రాంతానికి చెందిన డి.రమేష్ కొంతకాలంగా ఫోన్ మెసేజ్‌లతో ఆమెను వేధిస్తున్నాడు. ఆమెను లోబర్చుకోవాలనే దురుద్దేశంతో క్షోభకు గురిచేస్తున్నట్లు బాధితురాలు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైక్‌లు ఢీ

ఇల్లెందురూరల్: న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు బుధవారం మండలంలోని పోలారం గ్రామ సమీపంలో బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మర్రిగూడెం గ్రామపంచాయతీ ఏడుప్పులగూడెం గ్రామానికి చెందిన యువకులు మరో బైక్‌పై వచ్చి వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. కాగా మధు ప్రయాణిస్తున్న బైక్ కొంతభాగం దెబ్బతిన్నది.

ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

పాల్వంచ: పట్టణంలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు బుధవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. టాస్క్ రిసోర్స్ పర్సన్ పి.కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ–వ్యర్థాలను అనధికారికంగా ప్రాసెస్ చేయడం వల్ల ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు, పర్యావరణ కాలుష్యం పెరుగుతోందన్నారు. కంప్యూటర్ సీపీయూ వంటి ఎలక్ట్రానిక్ స్క్రాప్ భాగాలు హానికారక పదార్థాలు కలిగి ఉంటాయని, వీటిని రీసైక్లింగ్ చేయడం, పారవేయడం వల్ల ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ–వేస్ట్ రీసైక్లింగ్ సంస్థలకు అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ భరత్‌కృష్ణ, డీన్ టి.అవని, ప్రిన్సిపాల్ బి.రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకన్న, ట్రెనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఇ.క్రాంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టాస్క్ ఆర్పీ కరుణాకర్‌రెడ్డి

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వర్కర్ల నిరసన

ఇల్లెందురూరల్: మండలంలోని కొమరారం పీహెచ్‌సీలో విధులు నిర్వర్తిస్తున్న స్కీం, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్కర్లు జోగా లక్ష్మి, శ్రీలత, రోజారాణి, రాములమ్మ మాట్లాడుతూ.. తమను క్రమబద్ధీకరించాలని పలుమార్లు, పలురూపాల్లో నిరసన వ్యక్తం చేశామని చెప్పారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు సమస్యను వివరిస్తూ వినతిపత్రాలు కూడా అందజేశామని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ నెల 23వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని స్పష్టం చేశారు.



నిరసన తెలుపుతున్న వర్కర్లు

షాపింగ్‌మాల్ ఎదుట ఆందోళన



ఆందోళన చేస్తున్న హమాలీ వర్కర్లు, నాయకులు

పాల్వంచ: హమాలీలకు జీవన భృతి కల్పించాలని బుధవారం స్థానిక అంబేడ్కర్‌సెంటర్‌లోని షాపింగ్ మాల్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ హమాలీ వర్కర్లకు షాపింగ్‌మాల్‌కు వచ్చే ఎగుమతులు, దిగుమతుల పని ఇవ్వాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు షాపుల వద్ద దొరికే పనులపై ఆధారపడి జీవిస్తుంటారని తెలిపారు. కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, ఏజే రమేశ్, ఎంవీ అప్పారావు, దొడ్డా రవికుమార్, కె.సత్య, తులసీరామ్, నిరంజన్, చిరంజీవి, రాము, శాంతివర్ధన్, హమాలీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వీరయ్యపై అనుచిత వ్యాఖ్యలు తగదు..

జూలూరుపాడు: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన విధానం కాదని పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్‌నాయక్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఎవరైనా అనుచితంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో లకావత్ లచ్చునాయక్, గుగులోత్ ప్రియాంక, బానోత్ నవీన్, అరిగెల నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరరావు, గుగులోత్ శ్రీనివాసరావు, వాంకుడోత్ కిషన్‌నాయక్, భూక్యా అనిల్, రోకటి సురేశ్, రాంశెట్టి రాంబాబు, కొలిపాక వెంకటేశ్వర్లు, కొమ్మినేని రాంబాబు, భూక్యా ప్రసాద్, బోడా భాస్కర్, ముళ్లపాటి అప్పారావు, బోడా భీమారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంగీలాల్‌నాయక్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చుంచుపల్లి: పర్యావరణ పరిరక్షణ కోసమే కాకుండా అంతరించిపోతున్న పిచ్చుల మనుగడకు అందరూ కృషి చేయాలని జిల్లా పర్యావరణ ఇంజనీర్ బి.రవీందర్ సూచించారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడెంలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో మొక్కల రాజశేఖర్ పిచ్చుల సంరక్షణకు ధాన్యం కంకులు, గూళ్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణకు రాజశేఖర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్‌తో పాటు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం గూళ్లు ఏర్పాటు చేస్తున్న పర్యావరణ ఇంజనీర్ రవీందర్, రాజశేఖర్ తదితరులు

వేంకటేశ్వరస్వామి రథం ప్రారంభం



వేంకటేశ్వర స్వామి ఆలయంలో రథాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు తదితరులు

పాల్వంచ: పట్టణంలోని శ్రీనివాసగిరి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏప్రిల్ 30న జరిగే కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రచార రథాన్ని స్థానికులు కొత్త వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఆలయ అర్చకులు తోలేటి నగేశ్‌శర్మ, ఫణిరాజాచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేయగా.. భక్త సమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణాచార్యులు మాట్లాడారు. కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశామని, అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పసుమర్తి వెంకటేశ్వరరావు, ధర్మపురి రాము, ఊకె భద్రయ్య, కందుకూరి రామకృష్ణ, తాటికొండ శ్రీలత, సునీల్, నర్సింహారావు, సువ్వారపు వెంకటేశ్వరరావు, జిన్నె రమేశ్, బండి రాంజీ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

ఇల్లెందురూరల్: మండలంలోని నాయకులగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయాన్ని వేదమంత్రోచ్చారణల నడుమ ప్రారంభించారు. గ్రామస్తులంతా మూడు రోజులపాటు పూజలు చేశాక సాయిబాబా, దత్తాత్రేయ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం ఆలయంలో హోమం చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మూడు రోజులుగా గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంతో సందడిగా మారిది.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు